RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932


PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 264 గురువారం 24 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని

- ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని
- ముక్తకంఠంతో ఖండించిన యావత్ దేశం
- పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని ఖండించిన సినీ,
- రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు
- మౌనం పాటించిన జడ్జిలు, న్యాయవాదులు
- టెర్రరిజానికి భారత్ లొంగదు - అమిత్ షా
- ఉగ్రదాడిని సుప్రీంకోర్టు సైతం తీవ్రంగా ఖండించింది
- జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాల్లో ర్యాలీలు
- అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవాలని నినాదాలు

### టెర్రరిజానికి భారత్ లొంగదు - అమిత్ షా

ఉగ్రవాదానికి భారత్ లొంగదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. పహల్గాంలో పర్యటకుల హత్యకు కారణమైనవారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బుధవారం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళు లర్పించారు. మృతదేహాల వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్ లో పోస్ట్ చేశారు.



జమ్ముకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు సహా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించారు. ముష్కరుల దాడికి నిరసనగా శ్రీనగర్, డోగ్రా, కంగన్ సహా జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవాలని నినాదాలు చేశారు.

పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి గురించి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కశ్మీర్‌లోని పార్టీ నాయకులతో మాట్లాడానని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని ఆయన పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్?లో భద్రత కల్పించడానికి అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడాలని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే అభిప్రాయాన్ని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే సైతం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు."ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఐక్యత అనేది అవసరం. దేశ సరిహద్దులో ఉగ్రవాద దాడికి తగిన విధంగా బుద్ధి చెప్పాలి. 2000 సంవత్సరంలో జరిగిన భయంకరమైన చిట్టి సింగ్ పురా మారణహెూమం తర్వాత, ఇదే అత్యంత భయంకరమైన దాడి. నిరాయుధులైన, అమాయక పౌరులను హత్య చేసేవారు మనుషులు కాదు. ఇది పక్షపాత రాజకీయాలకు సమయం కాదు. ఈ ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరగాలి. ఉగ్రదాడి గురించి చర్చించడానికి దిల్లీలో గురువారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అవుతుంది."

**మౌనం పాటించిన జడ్జిలు, న్యాయవాదులు**

పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిని సుప్రీంకోర్టు సైతం తీవ్రంగా - మిగతా 2 లో


# ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ



2లో

- ★ మోదీకి అండగా ఉంటాం
- ★ తెలుగు వాళ్లు మరణించడం బాధకరం..
- ★ ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు
- ★ మృతి చెందడం పట్ల చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం
- ★ కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం

## భూమి చివరి రోజు ఎప్పుడు అవుతుంది?



2లో

ప్రపంచ ముగింపు 1,000,002,021 సంవత్సరంలో

నిపుణులు భూమిపై ఉన్న అన్ని జీవులు అదృశ్యమయ్యే ఖచ్చితమైన రోజును అంచనా

# వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటా

- » హత్య కేసుపై అన్ని విధాలుగా దర్యాప్తు
- » వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- » నిందితుల కోసం 12 బృందాలతో గాలింపు
- » వీరయ్య చౌదరి మృతదేహానికి నివాళులు
- » వీరయ్య సమర్థ నాయకుడని పార్టీకి ఎన్నో సేవలు చేశారని తెలిపారు



ఒంగోలులో మంగళవారం నాడు టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తన స్వస్థలమైన ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు తరలించారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడి చేరుకొని వీరయ్య చౌదరి మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం భరోసా - మిగతా 2 లో

# జనతా గ్యారేజ్ లా బీఆర్ఎస్ మారింది

- ❖ ఎల్కతుర్తిలో కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- ❖ తెలంగాణ అస్థిత్వాన్ని హిమాలయాల స్థాయికి తీసుకుపోయిన ఘనత కేసీఆర్‌ది
- ❖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ అస్థిత్వాన్ని హిమాలయాల స్థాయికి తీసుకుపోయిన ఘనత కేసీఆర్ ది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారంతా గులాబీ జెండా, తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ ఓ జనతా గ్యారేజీలా మారిందన్నారు. ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న నేపథ్యంలో ఇవాళ పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని కేటీఆర్ పరిశీలించారు. - మిగతా 2 లో

# ముగిసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్

కాంగ్రెస్ ఓట్లు ఎటువైపు?

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతం

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్ల పోలింగ్



హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. 81 మంది కార్పొరేటర్లలో 66 మంది కార్పొరేటర్లు, 31 మంది అఫిషియో సభ్యులలో 21 మంది ఓటు వేశారు. ఓటింగ్ లో బీఆర్ఎస్ మినహా బీజేపీ ఎంఐఎం , కాంగ్రెస్ ఓటర్లు తమ ఓటు బక్కు వినియోగించుకున్నారు. ఎంఐఎం తరఫున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలో నిలిచారు. - మిగతా 2 లో


## ఏపీ టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాల్లో అరుదైన రికార్డు



2లో

- » నేహాంజని అనే బాలికకు 600/600 మార్కులు
- » ఏలమంచిలి లోని చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎంద అనిత అనే విద్యార్థిని 599 మార్కులు
- » ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులు

# ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ



ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఆయన ఎక్స్ వేదికగా ఖండించారు.. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**మోడీకి అండగా ఉంటాం**

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

**తెలుగు వాళ్లు మరణించడం బాధకరం..**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు.

# భూమి చివరి రోజు ఎప్పుడు అవుతుంది?



భూమిపై ఉన్న జీవరాశి అంతా అదృశ్యమయ్యే రోజును శాస్త్రవేత్తలు కనుగొన్నారని అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. ఈ విషయంలో, జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయం మరియు నాసా నిపుణులు సంయుక్తంగా భూమిపై ఉన్న అన్ని జీవులు అదృశ్యమయ్యే ఖచ్చితమైన రోజును అంచనా వేశారు. సమాచారం ప్రకారం, అపోకలిప్స్ లేదా ప్రపంచ ముగింపు 1,000,002,021 సంవత్సరంలో జరుగుతుంది.

**భూమిపై జీవులు**

దీని ప్రకారం, రాబోయే బిలియన్ సంవత్సరాలలో, సూర్యుడు నెమ్మదిగా వేడెక్కడం ప్రారంభిస్తాడు, దీనివల్ల సముద్రాలు మరిగి అంతరిక్షంలోకి ఆవిరైపోతాయి. ఈ పరిస్థితి 999,999,996 సంవత్సరంలో ప్రారంభమవుతుందని, భూమిపై జీవం జీవించలేనిదిగా మారుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అదే సమయంలో, నాసా పరిశోధకులు కూడా సౌర తుఫానుల ప్రమాదం గురించి హెచ్చరించారు. 2024లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో సూర్యుడి నుండి వెలువడే శక్తివంతమైన ఉష్ణ వికిరణం మరియు (కరోనల్ మాస్ ఎజెక్షన్లు) భూమి వాతావరణంలో మార్పులకు కారణమవుతున్నాయని, దీని వలన ఉష్ణోగ్రత పెరుగుదల మరియు ఆక్సిజన్ తగ్గుదల సంభవిస్తున్నాయని నివేదించడం గమనార్హం.

# ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్



ఈ నెల 25న ఓట్ల లెక్కింపు చేపడతారు. అయితే బీఆర్ఎస్ పోలింగ్ గు దూరంగా ఉండటం, కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటింగ్ లో పాల్గొనడంతో ఫలితంపై ఉత్కకంఠ నెలకొంది. ఈ ఎన్నికలో ఎంఐఎం గెలిచే అవకాశం ఉండగా ఓడిపోతామని తెలిసినా బీజేపీ బరిలోకి దగడంతో రాజకీయం హీటెక్కింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఓటింగ్ కు దూరంగా ఉండటం, కాంగ్రెస్ పోలింగ్ లో పాల్గొనడం రాజకీయాన్ని మరింత రసకందాయంలో పరేసింది. అధికార కాంగ్రెస్ ఓట్లు ఎటువైపు అనేది ఆసక్తిగా మారింది. పోలైన మొత్తం ఓట్లలో యాభై శాతానికి ఒక్క ఓటు ఎక్కువ ఎవరికి లభిస్తే ఆ అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో 88 ఓట్లు పోలవగా ఇందులో పార్టీల మధ్య క్రాస్ ఓటు జరిగిందా అనేది ఉత్కంఠగా మారింది.

# ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని

మొదటిపేజీ తరువాయి

ఖండించింది. ఉగ్రదాడి మృతులకు సంతాపంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఉగ్రవాద చర్యను ఖండిస్తూ సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

"ఈ బుద్ధిహీన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదిలించింది. ఈ దాడి ఉగ్రవాద క్రూరత్వం, అమానవీయతను పూర్తిగా గుర్తు చేస్తుంది. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి సుప్రీంకోర్టు గౌరవప్రదమైన నివాళులు అర్పిస్తోంది. మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాం. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి." అని సుప్రీంకోర్టు ప్రకటన విడుదల చేసింది.

**'కశ్మీర్‌లో ఇలా జరిగినందుకు సిగ్గుపడుతున్నా'**

పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిని కశ్మీరీలపై జరిగిన దాడిగా పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ అభివర్ణించారు. నిందితులను శిక్షించాలని హెూంమంత్రి అమిత్ షాను కోరారు. ఈ సంఘటన కశ్మీర్ లో జరిగినందుకు తాను సిగ్గుపడుతున్నానని తెలిపారు. ఈ క్రమంలో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ముష్కర దాడికి వ్యతిరేకంగా శ్రీనగర్?లో జరిగిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.

ఈ దాడిని తమిళనాడు అసెంబ్లీ ఖండించింది. మృతులకు సంతాపం ప్రకటిస్తూ నిమిషం మౌనం పాటించారు సభ్యులు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిని ఇశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త సద్గురు జగ్గీవాసుదేవ్ ఖండించారు. దీన్ని భయంతో



సమాజాన్ని కుంగదీసే ఉద్దేశంగా అభివర్ణించారు. ఈ దాడికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. "ఉగ్రవాదం ముఖ్య ఉద్దేశ్యం యుద్ధం కాదు. భయంతో సమాజాన్ని కుంగదీయడం, భయాందోళనలను వ్యాప్తి చేయడం, సమాజాన్ని విభజించడం, దేశ ఆర్థిక వృద్ధిని దెబ్బతియ్యడమే. " అని సద్గురు పేర్కొన్నారు.

**జమ్మూకశ్మీర్‌లో నిరసనలు**

పహల్గాం ఉగ్రదాడికి నిరసగా శ్రీనగర్ లోని పోలీస్ కంట్రోల్ రూమ్ వెలుపల హింసకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు చేపట్టారు. అలాగే జమ్ములో వివిధ హిందూ సంస్థల సభ్యులు, బీజేపీ నాయకులు నిరసనలు చేశారు. శ్రీనగర్?లోని లాల్ చౌక్?లో కశ్మీర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులు ఆందోళనబాట పట్టారు.

# వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటా



మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వీరయ్య చౌదరి హత్య కేసుపై అన్ని విధాలుగా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. నిందితుల కోసం 12 బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. మంగళవారం నాడు వీరయ్య చౌదరిని దారుణంగా హత్య చేశారన్నారు. వీరయ్య సమర్థ నాయకుడని పార్టీకి ఎన్నో సేవలు చేశారని తెలిపారు. ఇలాంటి ఘోరం జరగడం జీర్ణించుకోలేకపోతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. "ఇలాంటి నేరాలు చేసినవారు కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త. బాధ్యులను పట్టుకుంటాం. కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి నేరస్థులు భూమ్మీద ఉండేందుకు అర్హులు కాదు. నేరస్థుల గురించి సమాచారం ఉంటే ఇవ్వాలని కార్యకర్తలను కోరుతున్నా. వీరయ్య చౌదరి కుటుంబాన్ని సొంత కుటుంబసభ్యుల్లా చూసుకుంటా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం నీచమైన మనస్తత్వం." – చంద్రబాబు, ముఖ్యమంత్రి. నిందితులను పట్టుకునే వరకు పోలీసుశాఖ నిద్రపోదని చంద్రబాబు వివరించారు. దీనిపై సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 9121104784కు ఫోన్ చేయాలని చెప్పారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. హత్య కేసుపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హత్య చేసింది స్థానికులా? కిరాయి గూండాలా? అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వ పాలనలో హింసకు తావులేదని చంద్రబాబు పేర్కొన్నారు. వీరయ్య చౌదరి హత్యకు కారణాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత కక్షలా? ఆర్థిక వ్యవహారాలా? అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం చంద్రబాబు వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం రామనారాయణరెడ్డి , డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

# ఏపీ టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాల్లో అరుదైన రికార్డు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ లో పదవ తరగతి ఫలితాల్లో ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 600కి 600 మార్కులు పొందింది. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు స్థానికంగా ఉన్న భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. 600/600 మార్కులు సాధించింది. దీంతో ఆ విద్యార్థినిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఎలమంచిలి లోని చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. అదే విధంగా పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రికకు 598 మార్కులు వచ్చాయి. దీంతో ఆమెను కూడా హెచ్ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. ఈ ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం,



అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 స్కూళ్లలో సున్నా




శాతం ఉత్తీర్ణత నమోదు కాగా... పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. అలానే ఏపీలోని 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవ్వగా.. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది.

# జనతా గ్యారేజ్ లా బీఆర్ఎస్ మారింది



మొదటిపేజీ తరువాయి

సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వరంగల్ లో అనేక మహాసభలు నిర్వహించుకున్నామని బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు వరంగల్ మళ్లీ వేధికైందన్నారు. సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 40 వేల వాహనాలు వచ్చినా పార్కింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని, పది లక్షల వాటర్ బాటిల్స్, పది లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఎటు వైపు నుంచి వచ్చే వాహనాలకు అటు వైపే పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాదాపు 100 డాక్టర్స్ టీమ్స్ అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

**పహెల్గం మృతులకు నివాళి:**

ఈ సందర్భంగా పహెల్గం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# ఉగ్రదాడిపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం!

**మోదీ అధ్యక్షతన అత్యవసర సమావేశం**

**ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భద్రతా వ్యవహారాల**

**కేబినెట్ కమిటీ దిల్లీలో అత్యవసరంగా భేటీ**

జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ దిల్లీలో అత్యవసరంగా సమావేశమైంది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా ముగించుకొని ఈ ఉదయం దిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్, విదేశాంగ శాఖ కార్యదర్శితో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉగ్రదాడి తర్వాత పరిస్థితులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ సూచన మేరకు మంగళవారం శ్రీనగర్ వెళ్లిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా,



బుధవారం ఉగ్రదాడి జరిగిన ప్రాంతానికి వెళ్లారు. శ్రీనగర్ నుంచి 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైసరన్‌కు హెలికాప్టర్లో చేరుకున్నారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఉగ్రదాడి జరిగిన తీరును అమిత్ షాకు అధికారులు వివరించారు. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఆయన నివాళులర్పించారు. అక్కడే బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారితో మాట్లాడి ఉగ్రదాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**'గట్టిగా బదులిస్తాం'**

అంతకుముందు పెహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. త్వరలోనే ఉగ్రదాడిలో పాల్గొన్న వారికి, కుట్రను అమలుచేసిన వారికి గట్టిగా బదులిస్తామన్నారు. పెహల్గాం ఉగ్రదాడిని అమానవీయ ఘటనగా పేర్కొన్న ఆయన, దేశ పౌరులందరికీ తీవ్రమైన బాధ, దు:ఖం కలిగించిందన్నారు. ఇలాంటి ఉగ్రదాడులతో భారత్‌ను భయపెట్టలేరని స్పష్టం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్న ఆయన, ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, దీనిని ఎదుర్కోవడంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని చెప్పారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# ఫార్మసిటీకి కి ప్రభుత్వం తీసుకున్న భూములపై నిజనిర్ధారణ



**రంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ :** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ఫార్మా సిటీ గా చెప్పిన ప్రాంతంలో ప్రస్తుత ప్రభుత్వం, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు , కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అక్కడి రైతులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నది. స్థానిక ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది.ఈ నేపథ్యంలో టి పి జేఏసీ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ బృందంగా వెళ్ళి బుదవారం అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశారు. టిపి జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ హర గోపాల్ ఆధ్వర్యంలో ఈ కమిటీ వివిధ గ్రామాలను సందర్శించింది. హైదరాబాద్ ఫార్మాసిటీ ప్రాజెక్టు రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, యాచారం, మరియు కడ్తాల్ మండలాల్లో స్థాపించాలని ప్రతిపాదించారు. ఇది ముచ్చర్ల గ్రామ సమీపంలో కార్యాచరణ జరిగింది. ఓ ఆర్ ఆర్ నుంచి 23కిలోమీటర్లు , విమానాశ్రయం నుంచి 25 కిలోమీటర్లు ఉంటుంది . ఇది శ్రీశైలం హైవే నాగార్జున సాగర్ హైవే మధ్యలో ఉంటుంది. దీని విస్తరణ 19,333 ఎకరాలు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా స్యూటికల్ ఇండస్ట్రియల్ క్లస్టర్ గా ఉంది. 2020 నాటికి టీఎస్ ఐఐసి 8,500 ఎకరాలు సేకరించింది. ముచ్చర్ల లో 2,387 ఎకరాలు.మేడిపల్లి లో 1,848 ఎకరాలు,గురుమిద్ద లో 1,229 ఎకరాలు ,మారా?న్ పేట లో 1,083 ఎకరాలు. తాటిపర్తి లో 752 ఎకరాలు పైరం గూడ లో 515 ఎకరాలు ఇప్పటికీ సేకరించిన భూములు ప్రభుత్వం ఇక్కడ పట్టా భూములకు 12 లక్షలు, అసెం ల్యాండ్ కు 8 లక్షలు రైతులకు ఇచ్చింది.ఇది చాలా తక్కువ మొత్తం. ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఒక ఎకరా రెండు కోట్ల వరకు మార్కెట్ విలువ ఉంది .కొంతమంది రైతులు ప్రభుత్వానికి భూమి అమ్మకపోతే బలవంతంగా ఒక గ్రామానికి 8 మంది ఎమ్మార్వో తో బలవంతంగా ఫోన్ చేయించి రైతులపై వత్తిడి తెచ్చి ఎమ్మార్వోల ఆధ్వర్యంలో భూములను తీసుకోవడం జరిగింది. భూమి అమ్మని రైతులకు రైతుబంధు ప్రభుత్వం వేయడం లేదు. అలా అయినా వాళ్ళు అమ్మాలని వాళ్లపై బలవంతంగా ఒత్తిడి తెస్తుంది.. ఇక్కడ చాలా మంది రైతుల కోర్టుకు వెళ్లి ,వాళ్ళు అవార్డులు తెచ్చుకున్నారు. అవార్డులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సవాల్ చేస్తూ వీరికి వ్యతిరేకంగా కోర్టులో రిట్ ఫైల్ చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఫార్మాసిటీని రద్దు చేస్తాను చెప్పుకొని ఈ విధంగా చేయడం ద్వంద ప్రమాణాలను సూచిస్తుంది.ఇక్కడ కూలీలు కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో సర్కారు భూములు తీసుకుంటే తాము కూలీలుగా ఎక్కడ పని చేయాలని వాపోతున్నారు. ఇక్కడ 90 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ వారి భూములు సేకరించగా, పది శాతం రెడ్ల భూములు సేకరించారు. మొత్తంగా ఇక్కడ రైతులు ప్రజలు ఈ ఫార్మాసిటీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని చెబుతున్నారు .ఇక్కడ ప్రాజెక్టు కొరకు ఫినిషింగ్ స్టార్ట్ చేసిన వెంటనే తాము కూడా ఈ ఫినిషింగ్ కూలదూసి తమ భూమిలో ఈ ప్రాజెక్టు రాకుండా ఉద్యమిస్తామని తెలిపారు. ప్రజాసంఘాలుగా రైతులు ప్రజలు చేసే ఉద్యమాలకు తప్పక మద్దతు తెలుపుతామని వారికి అండగా ఉంటామని రైతులకు హామీ ఇవ్వడం జరిగిందని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. ఈ నిజ నిర్ధారణ కమిటీలో లో హర గోపాల్, వనమాల, రవిచంద్ర, మీరా సంఘమిత్ర, సరస్వతి కవుల, న్యాయవాది సిద్ధిక్, కన్నెగంటి రవి , సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ , చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి. జ్యోతి, కో కన్వీనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నాటి నుంచి నేటికీ అర్హులకు అన్యాయమే

**నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి**

**వలిగొండ మండలం లో ప్రజల నుంచి వినిపిస్తున్న డిమాండ్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పైబడుతున్న నాటి నుంచి నేటి వరకు అర్హులకు న్యాయం జరగటం లేదు.ప్రతి ఎన్నికలలో హామీలు ఇస్తూ అమలు చేస్తున్న పథకాలు నిరుపేదల దరి చేరటం లేదు .పార్టీలు మారుతున్న పాలకులు మారుతున్న పేదల తల రాతలు , జీవన పరిస్థితులు మారటం లేదు అని ఆవేదనలే వినిపిస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు అభిమానులు వరకు మాత్రమే పథకాలు లబ్ధి పొందుతూ కాలం దొర్లిస్తున్నారు. పేదరికంలో మగ్గుతున్న ప్రజలు ఓటు కోసమే మాయమాటలతో మభ్యపెడుతూ అటు తర్వాత గట్టెక్కి పట్టించుకోకుండా. పోతున్నారు అనే ఆవేదన లే వినిపిస్తున్నాయి.దానికి నిదర్శనం వలిగొండ మండలంలోని అరూర్ గ్రామం ఎస్సీలు బీసీలు నిరుపేదలు ఇండ్లు పురిల్లు శిథిలావస్థలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.భూమి ఇంటి స్థలం లేని వాళ్లు రోజు కూలి పని చేసుకునే రెక్క కాడితే గాని డొక్కలోనికి వచ్చే బ్రతుకులు వారి పేదరికం జీవితాలు కు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్న పాలకులకు మాత్రం కనిపించడం లేదు అనే విమర్శలు సైతం ఉన్నాయి. పాలకుల దౌర్భాగ్య దుస్థితి నేటికీ ఉండటం బాధాకరం అంటున్నారు. ప్రతి గ్రామానికి 30 నుంచి 35 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ తొలుతగా నిరు పేదలైన అర్హులకే మంజూరు చేయాలి డిమాండ్ వినిపిస్తుంది. అధికార పార్టీ నాయకులకు భూమి ఉండి ఇండ్లు ఉండి అన్ని విధాలుగా ఉన్న వాళ్లకు ఇండ్లు మంజూరు చేయటంలో మతలబు ఏమిటి ? స్థానిక ఎమ్మెల్యే అధికారులు వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో మళ్లీ ఒకసారి అధికారుల తో రీ సర్వే చేసి అసలైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి అని కోరుతున్నారు. గ్రామ సభలు పెట్టి అర్హులైన వారిని ఎంపిక చేయాలని నిరుపేదలు న్యాయం జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మహానుభావులు దీనిపై చర్చించండి సామాజిక వేత్తలు అంటున్నారు.

# కష్టంతో గాక ఇష్టంతో చదివిన ఇంటర్ 'టైమ్స్'విద్యార్థుల ప్రభంజనం

**అభినందించిన కళాశాల కరస్పాండెంట్**

**అవినాష్ రాయ్, ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న లు**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** తమ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదువుకొని ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని టైమ్స్ కార్పొరేట్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ ,ప్రిన్సిపల్ బోటనీ వెంకన్నలు ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకుల ప్రభంజనం తమకెంతో గర్వకారణం అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న మాట్లాడుతూ , ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంగ లిఖిత 468/470, బైపీసీ విభాగంలో ఇఫత్ కౌసర్ 436/440, సిఇసి విభాగంలో దీక్షిత 493/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో సిమ్రాన్ కుమారి 972/1000, బైపీసీ విభాగంలో విద్యార్థిని నిహారిక 979/1000, సిఇసి విభాగంలో విద్యార్థిని వినూత్న 980/1000 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆయా విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు.బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తోపాటు కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్, డైరెక్టర్ అమితేష్ రాయ్ లు మెమొంటోలు అందజేసి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోటని వెంకన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, సభ్యత, నైతిక విలువలతో కూడిన విద్యను మేము విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.అనుభవజ్ఞులైన లెక్చరర్లతో పాఠాలను బోధించడం,విద్యార్థుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ మాట్లాడుతూ అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కుల ను సాధించారని చెప్పారు.ఇదే తమ కళాశాల విద్యార్థుల విజయ రహస్యమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.స్వామి, మహమ్మద్ రఫీ,రమేష్, ఎం సునీల్ కుమార్,శ్రీనివాస్,పిట్టల అంజనేయులు, శిరీష, దీపిక, మౌనిక, మాటూరి ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్ ల క్రమబద్ధీకరణకు సదవకాశం

**ఎల్.ఆర్.ఎస్. తో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని చేజార్చుకోవద్దు.**

**సమయం లేదు త్వరపడాలి ఇంతకంటే అవకాశం మరొకటి ఉండదు.**

**ఈ నెల 30లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు.**

**భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలి సూచించిన కలెక్టర్ హనుమంతరావు**






**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** అనధికార లే అవుట్ ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ ఎల్ఆర్ఎస్ కు సమర్పించిన ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తు లపై అవగాహన పరుస్తూ, జిల్లా లోని భూ యజమానులు అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ప్రతి ఒక్కరినీ ఎల్.ఆర్.ఎస్. పై వారికి ఉన్న అవగాహన ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్.ఆర్.ఎస్. యొక్క విశిష్టత వివరించారు.వారి సందేహాలను నివృత్తి పరుస్తూ, ఎల్.ఆర్.ఎస్ పై నెలకొన్న అపోహలను తొలగింపచేశారు.ఈ నెల 30వ తేదీ నాటికి ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు ముగుస్తున్నందున త్వరపడాలన్నారు. గడువు పొడిగించే అవకాశం లేకపోవచ్చునని, మళ్లీ ఇటువంటి అవకాశాలు రావని, భూ యజమానుదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో అర్హులైన వారందరు ఎల్ ఆర్ ఎస్ రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని మరోసారి గుర్తు చేశారు. ఎల్.ఆర్.ఎస్ కు ˊరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి సత్వరమే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు.అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలియజేసారు.ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్. రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు.అందుచేత అర్హులైన వారందరు ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ గడువు మార్చి 31తో ముగియగా, ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదీ అనగా ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించిందని అన్నారు.రాయితీ వర్తింపునకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ఎల్.ఆర్.ఎస్. అవగాహన కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ. శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, పంచాయతీ అధికారిణి సునంద, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సభకు తరలిరండి



**నర్సంపేట తెలంగాణ సేన :** 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 20,21,23, మరియు 24 వ వార్డు ల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జిల్లా నాయకులు నల్లమనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్, సంక్షేమ గురుకులాలు, కళాశాలలు, పాకాల ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంతర్గత రోడ్లు, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్, నర్సంపేట కి తీసుకు వచ్చిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కి దక్కుతుంది.బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల తోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవి. 420 హామీలు..100 రోజుల్లో అమలు చేస్తమన్నరు.మీవి 420 హామీలు కాదు.420 అబద్దాలు ప్రజలకు క్షమాపణ చెప్పండి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈనెల 27 న జరిగే 25 ఏండ్ల రజతోత్సవ సభకు 20,21, 23,మరియు 24వ వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో %దీ=ఖ% జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు %దీ=వా% పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామారావు మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, వాసం సాంబయ్య, పూల్లూరు స్వామి, పెండం వెంకటేశ్వర్లు 23 వార్డ్ అధ్యక్షుడు టార్జాన్ మంద ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు చుక్క అనిల్,24 వ వార్డు అధ్యక్షుడు పెరమండ్ల రవి 23వ అధ్యక్షుడు ఐలోని శ్రీనివాస్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మి నారాయణ, గాదే ఇస్సాకు, బొల్లెపల్లి కమల్, జన్ను మహేందర్, తోట సదానందం, జిత్తు, నల్ల మల్లారెడ్డి, రాంరెడ్డి, బోలె పాష, స్వరూప, , తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి డాక్టర్ సీతక్క

**కుంజ కుసుమాంజలి సూర్య**

**పైడాకుల అశోక్ పటేల్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**







**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం పోలారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారి ప్రథమ పుత్రుడు రాకేష్ వర్మ వివాహం రష్మిక తో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క.మండలంలోని ఓటాయి కాంగ్రెస్ పార్టీ కుటుంబం కు చెందిన కోడెం మహేందర్ వారి కుమారుడు అఖిల్ వర్మ వివాహం శ్వేత తో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కుంజ కుసుమాంజలి సూర్య ములుగు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ మండల ఇన్చార్జి బానోతు రూప్ సింగ్ . రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి సుంకర బోయిన మొగిలి బ్లాక్ అధ్యక్షులు.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ మాజీ.బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. కే ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా నాయకులు బోయినేని ప్రశాంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు.సిరిగిరి సురేష్ సోషల్ మీడియా కొత్తగూడ కోఆర్డినేటర్. ఎస్కే సయ్యద్ పాషా మాజీ కో ఆప్షన్ ముఖ్య అతిథులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరసవడ్ల వెంకన్న ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్. మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ కొంపల్లి శ్రీనివాస్. వంగ రవి బానోతు విజయ రూప్ సింగ్ మాజీ ఎంపీపీ కొత్తగూడ .జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల అధ్యక్షులు. ఈసం రమా సురేష్ మాజీ జెడ్పిటిసి గంగారం.పెండకట్ల యాకయ్య ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ పాషా టీపీసీసీ నెంబర్. తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**ముధోల్, ఏప్రిల్ 23( తెలంగాణ సేన న్యూస్) :**ముధోల్ మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్లో పహ్లగం లో హిందువులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ముధోల్ ప్రధాన రహదారి గుండా పాకిస్తాన్ ఖబర్దార్ అంటూ కొవ్వతులతో హిందు వాహిని సభ్యులు యువకులు వీడిసి సభ్యులు నిరసన తెలిపారు. మానవహారంగా ఏర్పడి పాకిస్తాన్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ ఉగ్ర దాడిలో చనిపోయిన వారిని స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జమ్ము కాశ్మీర్లో హిందువులపై దాడి చేసిన వారిని శిక్షించాలని భారతదేశంలో మరెక్కడ హిందువులపై ఇలాంటి దాడులు జరగకుండా మోడీ ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్ లాంటి చర్యలు చేపట్టాలని హిందూ వాహిని సభ్యులు కోరారు.

## చెరువులోని నల్లమట్టితో అక్రమ వ్యాపారం

**మూడు జేసిబిలతో....8ట్రాక్టర్ లతో....3టిప్పర్లతో...**



**ముధోల్, ఏప్రిల్ 23,(తెలంగాణ సేన న్యూస్) :** నల్లమట్టితో అక్రమ ధనార్జనకు తెర లేపారు. ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని పోలేరమ్మ చెరువులో నిబంధనలకు విరుద్ధంగా చెఱువులోని నల్లమట్టిని రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని పలువురు ధనార్జన కొరకై ఒడిగట్టారు. అనుమతిలో ఇద్దరు రైతులకోసం 120 ట్రిప్స్ ఒక జేసిబి,4 టిప్పర్ లు వాహనాల నెంబర్ లతో సహా ఇచ్చిన అనుమతికి పూర్తి విరుద్దంగా మూడు జేసిబిలతో, 15 ట్రాక్టర్ లతో, 4 టిప్పర్లతో 5 ఫీట్ల లోతులో 100 మీటర్ల మేర చెరువుల మట్టిని తరలించారు. ఇదే విషయంపై నీటిపారుదల ఏ.ఈ. దేవేందర్ ను అడుగగా ముధోల్ ఊరిలోని గ్రామస్తులకు వెళుతుంది కదా అని జవాబు ఇచ్చారు. ఒక అనుమతితో ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగుతున్నాయని తెలుపగా.... గంగాధర్ అనే ఉద్యోగిని పంపించి మట్టిని తొవ్వడం ఆపుతామని తెలిపారు. అధికారులను పలుమార్లు ఫోన్ చేయగా స్పందించలేరు. స్థానిక తహశీల్దార్ సి.ఐ మల్లేష్ ను పంపిస్తున్నానని తెలిపిన 5 నిమిషాలలో అన్ని వాహనాలు చెఱువులోని నుండి వెళ్లిపోవడం అనేది అనుమానాలకు తావిస్తోంది.

## రాష్ట్ర నాయకుడు పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైల రాజా వర్ధన్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఎల్బీనగర్ కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్లో నూతన వధూవరులు అభిషేక్ వర్ధన్ రెడ్డి నికిత రెడ్డిల వివాహానికి విచ్చేసిన మాజీ మంత్రులు సిద్దిపేట, సూర్యాపేట ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి , మాజీ మంత్రి ఉమా మాధవ రెడ్డి భువనగిరి, తుంగతుర్తి, మునుగోడు, నకిరేకల్, దేవరకొండ, ఆలేరు, మాజీ ఎమ్మెల్యే లు పైళ్ళ శేఖర్ రెడ్డి , గాదర్ కిషోర్ కుమార్ , కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య , రవీంద్ర నాయక్ గారు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , కర్నే ప్రభాకర్ , మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ జెడ్ పి చైర్మన్ లు ఎలిమినేటి సందీప్ రెడ్డి , దూదిమెట్ల బాలరాజు , రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌ను మున్సిపాలిటీగా ప్రకటించాలి: బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్

**జనాభా, వసతులు, ఆదాయ పరంగా మున్సిపాలిటీ ప్రమాణాలు నెరవేర్చిన ముధోల్**



**తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 23(నిర్మల్ జిల్లా)ముధోల్ :** తాలూకా పౌరుల కలలు నిజమయ్యే రోజు రావాలని, తాలూకా కేంద్రమైన ముధోల్‌ను మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించాలంటూ జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గురుప్రసాద్ యాదవ్ కోరారు. ముధోల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పురాతన చరిత్ర కలిగిన, చదువుల తల్లి అయిన ముధోల్ జనాభా 18 వేలు దాటి ఉంది. సుమారు 6,000 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. 16 ప్రైవేట్ ఆస్పత్రులు, 13 జూనియర్ కళాశాలలు, రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, రెండు ప్రభుత్వ పాఠశాలలు, రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయి. పంచాయతీలో 42 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. రెండు ట్రాక్టర్లు, ఒక ఆటో, పన్నుల ద్వారా పంచాయతీకి సంవత్సరానికి రూ. 16 లక్షల ఆదాయం లభిస్తోంది," అని ఆయన వివరించారు.ఇతర మున్సిపాలిటీలతో పోల్చితే ముధోల్‌లో మౌలిక వసతులు మరియు అభివృద్ధి పనులు ముందుండగా, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ముధోల్‌ను మున్సిపాలిటీగా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "ప్రజాప్రతినిధులు, మేధావులు, తాలూకా ప్రజలు అందరూ ఏకమై ఈ డిమాండ్ ను మద్దతు ఇస్తున్నారు. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ముధోల్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. లేకపోతే ముధోల్‌తో పాటు చుట్టుపక్కల గ్రామస్తులందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతాం," అని గట్టిగా హెచ్చరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 24 - 04 - 2025

## ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పాదపద్మార్చన

స్వర్ణ గిరి వేంకటేశ్వరుడు అష్టోత్తర శతనామాలు సేవ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 23 :** స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ నిర్వహించారు . బుధవారం భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లైనారు.జగదేక చక్రవర్తి అయిన పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం. మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా దర్శించి ఆనంద పరవశులైనారు.

## ఉగ్ర దాడి హేయమైన చర్య - కొన్యాల బాల్ రెడ్డి

ఉగ్రవాదుల దాడికి నిరసనగా క్షీరసాగర్ లో కొవ్వొత్తుల ర్యాలీ

**తెలంగాణ సేన న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పహల్ గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి దాదాపు 28 మంది హిందువులను టెర్రరిస్టులు పొట్టన పెట్టుకోవడం అమానుషమని ఇలాంటి దాడులు సభ్య సమాజం ఏమాత్రం సహించదని కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో కేబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ నుండి గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు హేయమైన చర్యగా భావిస్తూ ఉగ్రవాదుల దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందువులైన ముస్లింలైనా ఒంట్లో పారే రక్తం ఒకటేనని హింసకాండను హింసాత్మక చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి ఘటనలు పునరావతం కావద్దని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు యువకులు మహిళలు చిన్నారులు,అన్ని వర్గాల వారు తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన మాజీ జడ్పీటీసీ రామచంద్రం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో వరదరాజ స్వామి దేవాలయాన్ని దాతల సహాయంతో పునర్నిర్మాణం చేస్తున్నారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం తమ వంతుగా 51,111/- విరాళాలు అందించారు. ఈ నగదును దేవాలయ అర్చకులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, రామచంద్రం ను అభినందించి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా తమ రాజకీయ జీవితంలో ఎంతో మంది పేద కుటుంబాలకు లక్షలాది రూపాయలు ఆర్థిక సాయం అందించి నేడు దేవాలయాలకు కూడా తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్న రామచంద్రం అభినందనీయుడని పూజారి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్ కుమార్, అర్చకులు వేణుగోపాల్ చారి, పురుషోత్తమ చారి, నాయకులు లక్కాకుల నరేష్, తుమ్మ కృష్ణ, అంతని నర్సింలు, శ్రీశైలం,బిక్షపతి, నరేష్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా విధుల్లో చేరిన శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రఫీ.



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 23 :** మహబూబాబాద్ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గా విధుల్లో చేరిన శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రఫీ.అనంతరం మర్యాదపూర్వకంగా న్యాయమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కోర్టు సిబ్బంది,కోర్టు పరిపాలన అధికారి కాంతి కుమార్,సూపరిండెండెంట్ అమర్,మరియు జిల్లా ప్రధాన కోర్టు (మాజీ) పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకలూరి వెంకటేశ్వర్లు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్టు లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన

కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 23,(తెలంగాణ సేన న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి ముత్యం బిక్షం గౌడ్ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మరణించారు .బుధవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, టి యు డబ్ల్యు జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ముత్యం వెంకన్న ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిక్షం గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట కల్లుగీత కార్మిక సంఘం నాయకులు భర్త పురం కొమురెల్లి,గాడిపెల్లి సత్యనారాయణ,గౌరవ సలహాదారులు గునిగంటి మోహన్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్,కేజీ కేఎస్ మానుకోట మండల అధ్యక్షులు గుడె వెంకన్న,గండి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ రోజూ లాగానే ప్రజలను నేరుగా కలిసి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద





**తెలంగాణ సేన న్యూస్ బుధవారం (23) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి కర్తవ్యం - బి.ఆర్.ఎస్.పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్.పార్టీ %ూ Iూ % విప్పు శ్రీ కే.పి.వివేకానంద గారు ఈ రోజు పెట్‌బశీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రతీ రోజూ లాగానే ప్రజలను నేరుగా కలిసి వారి నుంచి సమస్యలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ఎమ్మెల్యే గారికి వినిపించారు.ఎమ్మెల్యే గారు వారి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.అలాగే పలువురు స్థానికులు వివిధ శుభ కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేశారు.

## ఎం ఎం టి ఎస్ రైలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పిస్తా

హైదరాబాద్ నుంచి (రాయగిరి) యాదగిరిగుట్ట వరకు ప్రయాణ సౌకర్యార్థం

భువనగిరి, ఆలేరు, జనగామ, రామన్నపేట స్టేషన్ ల లో రైళ్ల రాకపోకల సమయాల మార్పు అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

ఎస్ సి ఆర్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** ఎంఎంటిఎస్ రైలు ను నడిపేందుకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పిస్తానని, ఎస్ సి ఆర్ జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ కు , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు.బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయం లోని , సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి , కూలంకషంగా చర్చించి వినతి పత్రం సమర్పించారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి తెలంగాణ తిరుపతి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు ఎం ఎం టి ఎస్ రైలు నడిపేందుకు పనులు త్వరితగతిన పూర్తి చేసి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులతో పాటు, నిత్యం విద్యా ,ఉద్యోగ, వ్యాపారం, ఇతర ఉపాధి పనుల నిమిత్తం రాకపోకలు సాగించే వారికి ,ప్రయాణ సౌకర్యం మెరుగుపడ గలదని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్లమెంట్ కేంద్రమైన భువనగిరి , లోకసభ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్ లైనభువనగిరి, ఆలేరు, జనగాం, రామన్నపేట లలో , పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, రైళ్ల రాకపోకల సమయాలు మార్పు , అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణాల కోసం ఇటీవల పార్లమెంట్ లో ప్రస్తావించిన పలు అంశాలు తోపాటు, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విషయాలపై సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు.

## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం - తిరుపతి రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని కాంగ్రెస్ నాయకుడు ఉడెం తిరుపతిరెడ్డి అన్నారు,సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామానికి చెందిన సాయి స్వనీత్ కు సదరం సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఉడెం తిరుపతిరెడ్డి సాయి స్వనీత్ కు సదరం సర్టిఫికెట్ అందజేసిన అనంతరం ఉడెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ,ప్రజా సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ ముందుకు సాగుతుందని ఉచిత బస్ ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారని,సన్నబియ్యం పంపిణీ తో మరింత ఆనందంగా ఉన్నారని,అన్నారు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయ కేతనం ఎగురవేస్తుందని అన్నారు.

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**తానూర్:ఏప్రిల్ 23:తెలంగాణ సేన న్యూస్ :** తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూభారతి (నూతన ఆర్వోఆర్) చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామ స్థాయి అధికారులు కృషి చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసుకుని అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. భూ సమస్యలపై అనుభవజ్ఞుల ఉచిత న్యాయ సలహాలు కూడా లభిస్తాయన్నారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం గతంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియను తిరిగి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన చట్టం ప్రకారం భూకమతాలకు భూదార్ కార్డులు మంజూరు చేయబడతాయన్నారు. భూములు ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకొని భూభారతి చట్టం ప్రకారం సమస్యలను తీర్చుకోవాలన్నారు.ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లింగమూర్తి, ఇంచార్జి ఎంపీడీవో నసీరుద్దీన్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పి ఏ సి ఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, ప్రజలు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

ఎన్ఎస్‌యూఐ నాయకుడు శశి కుమార్



**ముధోల్: ఏప్రిల్ 23: తెలంగాణ సేన న్యూస్ :** ఇంటర్ ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని, తక్కువ మార్కులు వచ్చినా లేదా ఉత్తీర్ణత సాధించలేకపోయినా అది జీవితంలో ఓ ముగింపు కాదని ఎన్ఎస్‌యూఐ ముధోల్ నియోజకవర్గ నాయకుడు శశి కుమార్ అన్నారు.బుధవారం ముధోల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన ఎవరి జీవితం అర్ధాంతరంగా ఆగిపోదు. ఇది కేవలం ఒక మెట్టు మాత్రమే. జీవితంలో ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు గుర్తించాలి," అని అన్నారు.పపంచంలో ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నవారు అందరూ టాపర్లు కావడంలేదని, చాలామంది సగటు విద్యార్థులే జీవితంలో గొప్ప విజయాలు సాధించారని గుర్తు చేశారు. ఒక్కో దశలో పరీక్షలలో విఫలమైన వారు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఉదాహరణలు ఉన్నాయన్నారు.ఈ సందర్భంలో తల్లిదండ్రులకు కూడా ఆయన కొన్ని సూచనలు చేశారు. "మీ పిల్లలను ఇతరులతో పోల్చి విమర్శించకండి. తక్కువ మార్కులు వచ్చాయని దూషించకండి. బదులుగా వారిలో ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి ప్రోత్సహించండి. మార్కులు, ర్యాంకులు మాత్రమే ప్రతిభకు కొలమానం కావు," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఎస్‌యూఐ నాయకులు విష్ణు, ఈశ్వర్, అతిష్, అభిషేక్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతికను సన్మానించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క.



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కోనాపురం కు చెందిన లెక్కల శ్వేత భాస్కర్ రెడ్డి దంపతుల కూతురు అవంతిక ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలో 460/470 ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రంలో మూడో ర్యాంక్ సాధించింది ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద రైతు కుటుంబానికి చెందిన అవంతిక రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారికి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు తధానంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపంగా ముందస్తు విద్యారంగంపై ఎలా రాణించాలో ఏజెన్సీ ప్రాంతంలో వారి సేవలు ఉండాలని సీతక్క తెలిపారు.

## గుర్రము డెక్కను తొలగించిన రైతులు



**శాలిగౌరారం,తెలంగాణ సేన :** శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే తుర్కపల్లి శటర్స్ కి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను రామగిరి గ్రామ రైతులు చామల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం చేశారు. గుర్రపు డెక్కను తొలగించి ప్రాజెక్టు లోకి నీటి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లోడంగి మహేష్ , మొగుళ్ల శ్రీనివాస్ , బండారు శంకర్ లోడంగి సైదులు ,మాద నర్సింహ , బొడ్డు అవిలయ్య రాంబాబు ,బండారు మహేష్ లోడే సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కూతురు వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 23 :** సంస్థాన్ నారాయణపురం సీనియర్ జర్నలిస్టు చిలువేరు వీరేశం అరుణ కూతురు వివాహ వేడుక లో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. చౌటుప్పల్ పట్టణంలోని జయ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవానికి మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, చౌటుప్పల్ సంస్థాన్ నారాయణపురం జర్నలిస్టులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిపై స్పందించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క మాట్లాడారు జమ్ము కశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తునాను ఎలాంటి సిద్ధాంతం లేని ముష్కర మూక సాధారణ పౌరులను చంపడం దుర్మార్గం ప్రజల ప్రాణాలను బలిగొనాలని ఏ మతము చెప్పదు ఉగ్రదాడికి దిగిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి.ఉగ్రదాడిలో తమ ఆత్మీయుల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

## జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలి

ఇంటర్ లో గతము కంటే అత్యుత్తమ

ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి...

కలెక్టర్ హనుమంతరావు.



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 23 :** జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా 2024-2025 విద్యాసంవత్సరము నకు గాను ఉత్తమ ఫలితాలు సాదించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణి ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు.2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్థులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్థులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమణి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమం గా రావడం అభినందనీయమని అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను పేరుపేరునా అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాందాస్ గౌడ్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ సోదరి కుమార్తె వివాహం గౌరారం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది ఈ వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అందులో భాగంగా చేబర్తి తాజా మాజీ సర్పంచ్ అశోక్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు,నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవించారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం - బట్టు అంజిరెడ్డి

**తెలంగాణ సేన న్యూస్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు బుదవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో హరితసేన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి చెప్యాల రాజేశ్వరరావు, గజ్వేల్ ఇంచార్జి అనిల్ మొగిలి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా హరితసేన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి చిట్యాల రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు శోభ దంపతుల వివాహ వార్షికోత్సవం, అలాగే డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు లింగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వీట్స్, పండ్లు పంపిణీ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుదవారం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలోఇటీవల విడుదల అయిన జె ఈ ఈ మెయిన్స్ ఫలితాలు విడుదల అయిన సందర్భంగా ఆల్ ఇండియా లెవెల్ లో తెలంగాణ విద్యార్థులు సాధించిన మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరి లో 100 లోపు 10 ర్యాంకులు, మరియు 500 లోపు 31 ర్యాంకులు సాధించిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి పలువురికి స్వీట్స్ అందజేశారు అనంతరం ప్రభుత్వ దవాఖానాలలో పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ,సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ఏం, రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడిఎట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన లో భాగంగా ఈ రోజు గజ్వేల్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని,ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థల లో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు శ్రీ చైతన్య విద్యా సంస్థలలో చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ తాడి,సుభాష్, ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులను చూసి కారు ఆపిన మంత్రి సీతక్క



**ఖానాపూర్ తెలంగాణ సేన :** అశోక్ నగర్ గ్రామంలో రోడ్డుపై నిల్చున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మరియు వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్రావు ని చూసి కారు ఆపిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ఈ సందర్భంలో ప్రభుత్వ పథకాలు బాగా అమలు జరుగుతున్నాయా పంటలు ఎలా పండాయని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసి స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో మీ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ గుండ్ల యాకన్న గారు మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కదురు సారయ్య అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుస మునీందర్ బొంపెల్లి అనిల్ జాడి వెంకటేష్ కాదురు సమ్మయ్య కొత్త మల్లయ్య బొమ్మ గాని ఉప్పలయ్య కొత్త ఉప్పలయ్య ఇరుకు సాగర్ రావు అలవాల రమేష్ ఎండి సమ్మద్ గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 24 - 04 - 2025

## ప్రజల ఆలోచనలను మళ్ళించడానికే వక్ఫ్ చట్టం

### మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకూబ్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 23 :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక విధానాల నుంచి, ఆలోచనలను మళ్ళించడానికే వక్ఫ్ చట్టం తీసుకువచ్చారని, యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకూబ్ ఆరోపించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, కోట్లాది రూపాయల విలువ చేసే ,వక్ఫ్ ఆస్తులైన భూములను కార్పోరేట్ శక్తులకు కట్ట బెట్టడానికే మోది ప్రభుత్వం చేస్తున్న కుట్ర అన్నారు. వక్ఫ్ బోర్డులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణల సాకుతో, ముస్లిం యేతర మతస్తుల ను ట్రస్టులో సభ్యులుగా చేర్చడం వెనకాల ముస్లిం మైనారిటీలను అణచి వేసేందుకే పన్నాగం అన్నారు. ముస్లింల సంపద వారసత్వంగా తరతరాలుగా వస్తున్న కోట్లాది రూపాయల విలువైన వక్ఫ్ భూములు ముస్లింలకు దక్కకుండా చేసేందుకే చట్టం ఉద్దేశం అని స్పష్టమవుతుంది అన్నారు. ఆదాని ,అంబానీలకు కోట్లాది ఎకరాల వక్ఫ్ భూములను, కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేయడానికి బిజెపి వ్యూహాత్మకంగా చట్టం తీసుకువచ్చింది అన్నారు. ఏనాడు ముస్లింల పట్ల మంచి చేయకపోను చెడు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నడుము కట్టుకుందన్నారు. తలాక్ చట్టం ద్వారా బిజెపి ప్రచారం చేసుకోవడం తప్ప, ముస్లిం మహిళలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. 370 ఆర్టికల్ ను ,కాశ్మీర్ బూచీలు చూపించి ఓట్లు దండు కోవడానికి నాటి నుంచి నేటి వరకు బిజెపి చేస్తున్న కుట్ర గా అభివర్ణించారు. చట్టం ద్వారా ముస్లిం మైనారిటీల బావి వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారనుందని ఆందోళన వ్యక్తపరిచారు. తదనంతరం క్రిస్టియన్ ఇతర మతాలపై టార్గెట్ గా బిజెపి అడుగులు వేయనుంది అనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అమర కళాకారుల సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 29న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రం ను నియోజకవర్గం అడ్డగుట్టలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తో కలిసి ఆయన కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుజెఏసీ నాయకులు చర్చల చెందిన ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమంలో అమరులైన కళాకారుల సంస్మరణ సభను ఈనెల 29న బషీర్బాక్ ప్రెస్ క్లబ్లో నిర్వహిస్తున్నారు తెలిపారు. ప్రజా ఉద్యమ కళాకారులు ప్రజా సమస్యలపై పాటలు పాడుతూ ఉద్యమాలకు ఊతమిచ్చి జనం పాటలు పాడిన అమర కళాకారులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు సంస్మరణ సభకు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు , కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యం, తెలంగాణ ఉద్యమకారుల మహిళ వేదిక రాష్ట్ర కోశాధికారి టి. వెంకటలక్ష్మి ,రాష్ట్ర నాయకురాలు వి.అరుణ , ఎస్. ఉమ మొదలైనవారు పాల్గొన్నారు.

## కాల్పులు ఆపి శాంతి చర్చలు జరపాలి

### పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నిరసన




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కర్రే గుట్టలో వేల బలగాలు చుట్టూ ముట్టి జరుపుతున్న కాల్పులను వెంటనే ఆపాలని, శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తెలిపారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు జరపాలని పలుమార్లు ప్రకటనలు చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దాటవేసే ధోరణిలో కాలయాపన చేయడం సరికాదని తెలిపారు. ఈ దేశ పౌరుల పైన దాడులు చేసి హత్య చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు నాగభూషణం, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీహరి, ప్రజా కళా మండలి అధ్యక్షులు జాన్, తెలంగాణ రైతాంగ సమితి అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, కడమంచి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కిందిస్థాయి ఉద్యోగుల పైన రైల్వే అధికారుల అరాచకాలు

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కింది స్థాయి ఉద్యోగుల పైన రైల్వే అధికారుల ఆగడాలు రోజుకి పెట్రేగిపోతున్నాయి. డు ఆర్ డై అన్నట్లు వ్యవహరిస్తున్నారు పై అధికారులు.. అయితే చేయండి లేకపోతే ఉద్యోగం వదిలేసి వెళ్ళిపొండి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కిందిస్థాయి ఉద్యోగుల పైన రైల్వే అధికారులు అధిక పని భారం పెట్టి తమను ఇబ్బందుల పాలకు గురి చేస్తున్నారని కింది స్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతటి పని అయినా ఆ రోజే చేసి వెళ్లాల్సిందే, ఎంత సమయమైన ఏమైనా మీకు ఆరోగ్యం బాలేకున్నా సరే చేసి వెళ్లాల్సిందే అని ఆంక్షలు విధిస్తున్నారు అధికారులు. దీంతో ఉద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని తమ బాధను వెళ్లగక్కుతున్నారు . ముఖ్యంగా సంచాలన్ భవన్లో అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. అధిక పని భారం వల్ల తమ ఆరోగ్యం రోజురోజుకు దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఉద్యోగస్తులు. తమకు న్యాయం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంను రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు.



# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.

## వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే


### అమెరికా కొత్త నిబంధన



అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 24 - 04 - 2025

# వలస 'జులుం'పై అమెరికన్ల ఆగ్రహం



అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్ల వ్యతిరేకత అంతకంతకూ ఊపందుకుంటున్నది. ముఖ్యంగా వలసదారుల విషయంలో ట్రంప్ ఫర్మానాలు ప్రజల ఆగ్రహానికి గురవుతున్నాయి. ఆయన 'నా మాటే శాసనం' అన్నట్టుగా వ్యవహరిస్తుంటే అమెరికా ప్రజలు 'మనది రాజరికం కాదు' అంటూ వీధుల్లోకి వస్తున్నారు. ముందుగా 'అక్రమ' వలసదారులపై ట్రంప్ సర్కారు దాడులు ప్రారంభించినప్పుడు సామాన్య ప్రజానీకం పెద్దగా పట్టించుకోలేదు. తర్వాత రోజుల్లో ఆయన 'సక్రమ' వలసదారులపైనా కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం అమెరికా పౌరులకూ రుచించడం లేదు. ఈ నెల 5న 'హ్యాండ్స్ ఆఫ్' పేరిట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా శనివారం '50501' పేరిట దేశవ్యాప్తంగా భారీ నిరసన ప్రదర్శనలు జరిగాయి. 50 రాష్ట్రాలు, 50 ప్రదర్శనలు, 1 ఉద్యమం అన్న అర్థం వచ్చేలా ఆ పేరు పెట్టడం విశేషం. రాజకీయ రాజధాని వాషింగ్టన్, ఆర్థిక రాజధాని న్యూయార్క్‌తో సహా పలు నగరాలు ట్రంప్ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లాయి. వలసదారుల నిర్బంధాలు, బహిష్కరణలపై అమెరికా పౌరులు గళమెత్తడం ఈ ఆందోళనల ప్రత్యేకత. అమెరికా ప్రభుత్వ ప్రతీకారానికి భయపడి చాలామంది వలసదారులు మౌనంగా ఉండిపోవడం తెలిసిందే.అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస నిబంధనల్లో తీసుకువస్తున్న మార్పుల వల్ల ఎక్కువగా దక్షిణాసియా సంతతివారే ప్రభావితమవుతున్నారు. ట్రంప్ పాలనలో వలసదారుల విషయంలో అనుసరించే నిర్దిష్టమైన విధి విధానాలు గాలికెగిరిపోతున్నాయి. వలసదారులకు ఈ సమస్య ఎప్పుడూ ఉండేదే అయినప్పటికీ ఇంతకు ముందెన్నడూ చూడనివిధంగా హక్కుల ఉల్లంఘనలు జరుగుతుండటం ప్రజలను కలచివేస్తున్నది. వలసదారులను అరెస్టు చేసి రాత్రికిరాత్రే ఏదో దేశానికి పంపిస్తున్నారు. వారు ఎక్కడ ఉన్నారనేది కనీసం సొంత కుటుంబాలకు సైతం తెలియని పరిస్థితి. విద్యార్థి వీసాలను రద్దు చేయడమే కాకుండా, సెవిస్ (స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)లో చెల్లుబాటయ్యే విద్యార్థి హోదాలను కూడా ప్రభుత్వం రద్దు చేస్తున్నది. ప్రస్తుతం కోర్టుల్లో దీన్ని సవాలు చేస్తూ అనేక కేసులు నమోదయ్యాయి. జన్మతః పౌరసత్వ హక్కు రద్దుపై సుప్రీం కోర్టు స్టే కూడా విధించింది.వలసల కారణంగానే పురుడు పోసుకున్న అమెరికాలో ఇప్పుడు వలసదారులకు కడగండ్లు ఎదురుకావడం ఓ విడ్డూరమే. అయితే, ఇది ఇప్పటికిప్పుడు మొదలైన సమస్య కాదు. 1900ల ప్రారంభంలో అమెరికన్లకు, ఇతర ఆసియన్లకు చైనీస్ ప్రవేశం నిషేధించారు. రెండో ప్రపంచయుద్ధం రోజుల్లో అమెరికన్లను జపనీస్ గుండుగుత్తగా నిర్బంధ శిబిరాలకు తరలించిన చరిత్ర మరువలేం. ఇలాంటి జాతి పరమైన మినహాయింపులను మనం అమెరికా చరిత్రలో అనేక సందర్భాల్లో చూడవచ్చు. 9/11 ఉగ్రదాడి తర్వాత ముస్లిం వ్యతిరేక విధానాలు అమలుచేయడం తెలిసిందే. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం 'ఏలియన్ ఎనిమీ యాక్ట్' వంటి భ్రష్టు పట్టిన పాత చట్టాలకు పునరుజ్జీవం కలిగించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ప్రస్తుత ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ట్రంప్ సర్కారు వలసదారుల విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది.

# పాతికేండ్లలో రెండు పరివర్తనలు




తెలంగాణ భూమి తన పరివర్తన కోసం 18వ శతాబ్ది ఆరంభం నుంచి 20వ శతాబ్ది చివరి వరకు మూడు శతాబ్దాల పాటు పాలకులతో అనేక సాయుధ సంఘర్షణలు సాగించింది. ఈ సుదీర్ఘ కాలంలో ప్రజల పోరాటాలు సర్వాయి పాపన్న నుంచి నక్సలైట్ పోరాటం దాకా పలు సందర్భాలలో కనిపించాయి. కొన్ని మధ్యయుగాల రాచరిక ఫ్యూడల్ వ్యవస్థలతో కాగా, మరికొన్ని స్వాతంత్ర్యానంతరం ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య దశలో. స్థానిక ఫ్యూడల్ వర్గాలతో పాటు అంతర్గత వలస పాలకులతో. ఈ 300 ఏండ్ల దశ నుంచి తెలంగాణ పరివర్తనా ఆరాటం 21వ శతాబ్ది ఆరంభంలో బీఆర్ఎస్ స్థాపనతో నిరాయుధ శాంతియుత ఉద్యమ దశలోకి పరివర్తన చెందింది.2014లో లక్ష్యాన్ని సాధించింది. గత పాతికేండ్లలో ఇది మొదటి పరివర్తన కాగా, స్వరాష్ట్ర సాధన తర్వాత నుంచి తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను తీర్చిదిద్దుకునే రెండవ పరివర్తనా దశలోకి ప్రవేశించింది. స్వల్పకాలంలోనే అనేక విజయాలు సాధించింది. గత పాతికేండ్ల ఈ రెండు పరివర్తనల నాయకత్వం కేసీఆర్ ఆధ్వర్యాన బీఆర్ఎస్‌దే. ఆ విధంగా గత కాలపు మూడు వందల సంవత్సరాల అనిశ్చిత దశ తిరుగులేని విధంగా ముగిసిపోయి, తెలంగాణ కోరుకున్న ఒక కొత్త దశ ఆరంభమైంది.తెలంగాణ పరివర్తనకు ఆ విధమైన నాయకత్వం వహించిన బీఆర్ఎస్ పార్టీ తన రజతోత్సవాన్ని (2001-25) ఈ నెల 27న ఈ గడ్డకు చారిత్రక కేంద్రమైన వరంగల్లులో జరుపుకోనున్నది. ఆ వివరాలలోకి వెళ్లటానికి ముందు, గతం గురించి కొంత క్లుప్తంగానైనా చెప్పుకోవటం అవసరం. దక్కన్ పీఠభూమిలో భాగమైన తెలంగాణ వర్షాభావాలు, రాతి నేలలు, కొన్ని ప్రాంతాలలో అడవులు, రెండు పెద్ద నదులున్నా అభివృద్ధి కాని సాగునీటి వనరులు, చెరువులూ బావుల కింద పరిమిత వ్యవసాయం వంటి సమస్యలు ఒకవైపు ఉండగా, స్థానిక ప్రభువులు, ఫ్యూడల్ వర్గాలు, బయటినుంచి వచ్చి చేరిన వ్యాపార బృందాలు మరొకవైపు మోహరించి తరతరాలుగా దోపిడీకి గురైంది. ఇందుకు వ్యతిరేకంగా, ప్రత్యామ్నాయ వ్యవస్థల నిర్మాణం కోసం సర్దార్ పాపన్న నుంచి రైతాంగ సాయుధ పోరాటం వరకు అనేక ఘర్షణలు దేశ స్వాతంత్ర్య కాలంవరకు సాగాయి. స్వాతంత్ర్యంతో ముగిసిపోవలసిన ఆ పీడన, స్థానిక భూస్వామ్య దోపిడీతో పాటు సీమాంధ్ర ధనిక వర్గాల అంతర్గత వలస పాలనగా కొనసాగి, ఆ కారణంగా ఒకవైపు ప్రత్యేక రాష్ట్ర ఆందోళనలు, మరొకవైపు నక్సలైట్ పోరాటాల వంటి మార్గాలలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటనలను ఎదుర్కొన్నది.ఈ నేపథ్యంలో దీర్ఘకాలం పాటు సామాన్యుల నిరసనలు, ప్రతిఘటనల సంప్రదాయం ఉన్నందువల్లనే తొలిదశల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలలో హింస చోటుచేసుకున్నది. రెండవ వైపు నుంచి సీమాంధ్ర ధనిక పాలకులకు తెలంగాణపై పట్టు పోరాదు గనుక, వారి మోచేతి నీళ్లు తాగి బతుకుతుండిన ఇక్కడి కాంప్రదార్ క్లాస్‌కు ఎంగిలి మెతుకులు కావాలి గనుక, ఇరువురు కలిసి ఉద్యమకారులపై అంతకు అనేక రెట్ల హింసకు పాల్పడ్డారు. నక్సలైట్ ఉద్యమం విషయానికి వస్తే, అందులోని విప్లవ సిద్ధాంతం మాట ఎట్లున్నా, ప్రధానంగా వందల ఏండ్ల ఫ్యూడల్ పీడన పట్ల, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అంతర్గత వలస దోపిడీ పట్ల ధిక్కారంతోనే ఇక్కడి ప్రజలు నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల వలెనే ఇది కూడా తీవ్ర అణచివేతకు గురైంది. రెండింటిని అణచివేసిందీ అవే శక్తులు.18వ శతాబ్దం మొదట సర్వాయి పాపన్నతో ఆరంభమైన ఈ ప్రతిఘటనలు, అణచివేతల చరిత్ర ఆ విధంగా 20వ శతాబ్ది చివరివరకు కొనసాగింది. ఈ విధమైన 300 సంవత్సరాల ఎడతెగని చరిత్ర కారణంగానే తెలంగాణ పేరు ప్రపంచవ్యాప్తంగా వివిధ అధ్యయనాలలో నమోదైంది. తెలంగాణ అనే పేరు వినని అకడమీషియన్ అంటూ బహుశా ఎవరూ ఉండరు.ఆ విధంగా మూడు శతాబ్దాల పాటు కల్లోల పథంలో సాగివచ్చిన తెలంగాణ, 20వ శతాబ్దపు చివరి 10 సంవత్సరాలలోకి (సుమారు 1990 తర్వాత నుంచి) ప్రవేశించినప్పటి నుంచి ఒక సంధి దశను చూసింది. మౌలికంగా సమస్యలు, స్వరాష్ట్ర ఆకాంక్ష వెనుకటి వలెనే ఉన్నాయి. 1970ల నాటి ఉద్యమం మందగించింది. నక్సలైట్ ఉద్యమం బాగా బలహీనపడసాగింది. వెనుకబడిన వర్గాలను, పేదలను తగినంత ఆకర్షించిన ఎన్టీఆర్, చంద్రబాబు కుయుక్తుల వల్ల అధికారంతో పాటు ప్రాణాన్ని సైతం కోల్పోవటం, చంద్రబాబు పాలన తెలంగాణకు మరింత హానికరంగా పరిణమించటంతో ఇక్కడి సమస్యలు, ప్రయోజనాల దృక్కోణం నుంచి తిరిగి పెద్ద శూన్యం ఏర్పడటం మొదలైంది.ఈ వివిధ పరిస్థితుల మధ్య, 21వ శతాబ్ది సమీపిస్తున్నకొద్దీ స్వరాష్ట్ర సాధన తప్పనిరి అనే మాట నెమ్మదిగా తిరిగి వినరావటం మొదలైంది. క్షేత్రస్థాయిలో గమనించినపుడు, 1969-71 కాలం లో ఉండిన చదువులు, ఉద్యోగాలు, అభివృద్ధి సమస్యలు మరింతగా పెరిగాయి. నీటి సమస్య మరీ ఎక్కువైంది. గత ఉద్యమాల కాలంలో సాగునీటి సమస్య ఉండినప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల మరింత భూమి సాగు చేయవలసి రావటం, చెరువులూ బావులు వట్టిపోతుండటం, బోర్లకు కరెంటు కొరత, ప్రభుత్వ సహకారం అరకొర కావటం, పెట్టుబడుల లేమి, అప్పుల భారం, మార్కెటింగ్ మోసాలు, అందుబాటుకు రాని విత్తనాలూ ఎరువులు, మరొకవైపు కుటుంబ సభ్యుల మధ్య భూమి పంపిణీతో పొలాలు ముక్కచెక్కలు కావటం, వాటి అమ్మకాలు, వలసల వంటివి గతం కన్న తీవ్ర సమస్యలయ్యాయి. రైతులు, పేద ల ఆత్మహత్యలు పెరిగాయి. భూమిపై వ్యవసా యంపై, వనరులపై ఒత్తిడి పెరిగింది. వీటి మూ లంగానే యువకులు నక్సలిజం వైపు మళ్లగా, 1990 ప్రాంతం వచ్చేసరికి సీమాంధ్ర పాలకుల తో పాటు వారితో కుమ్మక్కయిన తెలంగాణ ధనిక వర్గాలు కలిసి 20 ఏండ్లలో (1970-90) వేలా ది మంది యువతీ యువకుల ప్రాణాలు తీశారు.ఆ విధంగా 1990లు ఒక శూన్యరూపంలో ఆవిష్కృతమవుతుండగా, సరిగా ఆ సరికొత్త దశకు సరిపోగల ఆ శూన్యాన్ని పూరించగల వ్యూహాన్ని, ఉద్యమ కార్యాచరణ మార్గాన్ని రూపొందించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. లక్ష్యం, ఫిలాసఫీ ఇదివరకటివే. ఆ లక్ష్యసాధనకు తగినవని ఆయన భావించిన వ్యూహం, ఆచరణ మార్గం మాత్రం భిన్నమైనవి. ఆ మేరకు కేసీఆర్ చేసిందేమిటి? ఒకటి, లక్ష్యం అదే అయిన స్థితిలో ఈ సరికొత్త దశ ఏమిటి? ఈ దశలో వివిధ పరిస్థితులు, సామాజిక తరగతులు, వాటి ఆకాంక్షలు, ఉద్యమ సన్నద్ధతలు, ప్రత్యర్థుల తీరుతెన్నులు ఏ విధంగా ఉన్నాయి? వీటన్నింటి మధ్య నుంచి ప్రయాణం, లక్ష్యాన్ని చేరుకోవటానికి తగిన వ్యూహం ఏ విధంగా ఉండాలి? ఆ వ్యూహానికి సరిపోగల ఆచరణ మార్గమేమిటి? అన్నవి తన ఆలోచనలు, ఇతరులతో చర్చల ద్వారా రూపొందించుకోవటం. అందుకు ప్రయాణ గమనంలో, అనుభవాలను బట్టి, అవసరమైన సవరణలు చేసుకోవటం ఇదీ కేసీఆర్ చేసిన పని. ఆ క్రమంలో ఇక చివరిదాకా ఎట్టి పరిస్థితులలో రాజీ పడకపోవటం. ప్రజలకు పూర్తి విశ్వాసాన్ని కలిగించి తన వెంట నిలుపుకోవటం.2001లో పార్టీ స్థాపన నాటికే తన వద్ద ఈ వ్యూహాలు సిద్ధంగా ఉండటం వల్ల ఆ మేరకు ఆచరణలు కూడా స్థూలంగా కనిపించటం మొదలైంది. ఆ విధంగా చూస్తూ చూస్తుండగానే ఆయన వెంట వివిధ ప్రజావర్గాలు చేరసాగాయి. ఆ పరిణామానికి తెలంగాణ వ్యతిరేకుల వైపు నుంచి ప్రతిక్రియలు వెంటనే సరైనవనేందుకు రుజువుగా నిలిచాయి. దెబ్బతీసేందుకు ప్రత్యర్థి శక్తులు ప్రయత్నించిన కొద్దీ ఉద్యమానికి, కేసీఆర్‌కు ప్రజల మద్దతు వేగంగా పెరగటం కనిపించింది. మొత్తమ్మీద ప్రస్తుత చర్చ సందర్భంగా గుర్తించవలసిన విషయం ఏమంటే, తెలంగాణ ప్రజల 300 ఏండ్ల ఆరాటం అప్పటి పోరాటాల సుదీర్ఘ దశను దాటివచ్చి, బీఆర్ఎస్ స్థాపనతో మొదలైన ఒక కొత్త పరివర్తనా దశలోకి ప్రవేశించింది. ఆ పని విజయవంతంగా జరిగింది.కేసీఆర్ నాయకత్వాన అది మొదటి పరివర్తనా దశ (2001-14). పైన అనుకున్నట్టు తెలంగాణ ప్రజల బాధలు, గాథలు ఆకాంక్షలు అవే. కానీ, లక్ష్యాన్ని చేరేందుకు అనుసరించే మార్గం భిన్నమైనది. ఆ అర్థంలో దానిని పరివర్తన అంటున్నాము. ఈ దశలో జరగవలసింది స్వరాష్ట్రమనే లక్ష్యాన్ని చేరటం. ఆ పరివర్తనను చేరుకున్న తర్వాత, పరిపాలన ఇక్కడి వారి అధీనంలోకి వస్తుంది గనుక, ఈ నేల, ఈ ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు తగినవిధంగా ముందుకు వెళ్లటమనే రెండవ పరివర్తన దశ వస్తుంది.ఇందులో మొదటి పరివర్తన 2001లో మొదలై 2014 వరకు ఏ విధంగా జరిగిందో తెలిసిందే. ఇక రెండవ పరివర్తన కూడా పదేండ్ల కాలంలో కొంతమేరకు ఘనంగా, అనూహ్యంగా, కొంతమేరకు సంతృప్తికరంగా జరిగి, కొంతమేర ఇంకా మిగిలి ఉంది. తెలంగాణ ఈ రెండవ పరివర్తనలోకి తిరుగులేని విధంగా ప్రవేశించిందన్నది మాత్రం నిర్వివాదాంశం. ఈ రోజు 2014 కన్న ముందటి తెలంగాణతో ప్రస్తుత స్థితిగతులను పోల్చిచూసినట్టయితే ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా గణనీయమైన మార్పులు కనిపిస్తాయి. అవన్నీ పలు స్వతంత్ర సంస్థల రికార్డులలో నమోదైనవే అయినందున ఇక్కడ తిరిగి రాయటం లేదు. ఈ విధమైన రెండవ పరివర్తనను మరింత ముందుకు తీసుకుపోయేందుకు వీలుగా పార్టీని, సమాజాన్ని సన్నద్ధం చేసే మహత్తర కార్యక్రమం వరంగల్ సభతో మొదలుకానున్నది. ఆ పని చేయగలది ఈ గడ్డ కోసం, ఈ గడ్డపై పుట్టి, ఈ గడ్డకు అంకితమైన బీఆర్ఎస్ మాత్రమే. అది తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ.

# మారని బానిస భావాలు



బ్రిటిష్ వాడు రైళ్లు వేయడం వల్ల, విద్యావైద్య రంగాలను అభివృద్ధి చేయడం వల్ల భారతదేశం బాగుపడిందని మురిసిపోయేవారు కొందరు నాడూ ఉన్నారు, నేటికీ ఉన్నారు. కానీ, తెల్లదొరలు వచ్చింది మనలను బాగుచేయడానికి అనుకోవడం ఏమైనా బాగుంటుందా? భారతదేశ సంపదను వారు ఎంతెంత దోచుకుపోయారో లెక్కే లేదు. దోపిడీని వ్యవస్థీకృతం చేసేందుకు, సంపదను తరలించుకుపోయేందుకు చేసిన ఏర్పాట్లన్నింటినీ భారతదేశ భాగ్యవిధాతలని పొగడటం అవివేకం కాదా? అంతకన్నా బానిస మనస్తత్వం ఇంకొకటి ఉంటుందా? తెల్లోడు మనకు నాగరికత నేర్పాడంటే ఆమోదయోగ్యమవుతుందా? తెలంగాణ వ్యవసాయం గురించి కూడా ఈ గడ్డ మీద పుట్టిన కొందరికి ఈ తరహా భావాలే ఉండటం, అవి ఇప్పటికీ కొనసాగడం గురించి ఏమనుకోవాలి? అప్పుడెప్పుడో వందేండ్ల క్రితం నిజాంసాగర్ ఆనకట్ట కడితే ఆంధ్రావాళ్లు వచ్చి తెలంగాణ వాళ్లకు వ్యవసాయం ఎలా చేయాలో నేర్పారట. అంటే ఇక్కడ దండిగా నీళ్లున్నాయి కానీ సాగు తెలివిడి లేదని సెలవిస్తున్నారు ఘనత వహించిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సెటిలర్లు వచ్చారు. ప్రాజెక్టుల కింద భూములు కొన్నారు. ఎవుసం చేసుకొని బాగుపడ్డారు. అందరినీ ఆదరించి, అక్కున చేర్చుకునే తత్త్వం గల తెలంగాణ బిడ్డలు కూడా సెటిలర్లను కడుపులో పెట్టుకుని కాపాడారు. దీని మీద ఎవరికీ ఎలాంటి సందేహాలు, అభ్యంతరాలు లేవు. కానీ 'సాగు నేర్పడం' అంటే కచ్చితంగా బానిస బుద్ధే. పాతికేండ్ల కిందట ఓ నవలలో ఇలాంటి భావాలే రచయిత్రి వ్యక్తం చేసినప్పుడు పెద్ద దుమారమే చెలరేగడం ఈ సందర్భంగా గుర్తుకు రాకమానదు.అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి రైతులను ఆగమాగం చేసినోళ్లు ఇప్పుడు రైతు ఆత్మగౌరవానికే ఎసరు తెస్తున్నారు తమ అతి తెలివితో. రైతు మహోత్సవం వేదికపై తెలంగాణ రైతుకు అవమానకరమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం ఎలా అర్థం చేసుకోవాలి? ఎంతైనా తెలంగాణ సోయి లేని పార్టీకి పెద్ద కదా.. ఆ మాత్రం పొరుగు బానిసత్వం ఉండొచ్చునని సరిపెట్టుకోవాలా? ఆంధ్రాలో కాటన్ కట్టిన ఆనకట్టల తర్వాతే వ్యవసాయం బాగుపడిందన్న మాట నిజం. వాళ్లు ఆయనకు గుళ్లూ గోపురాలు కట్టి, విగ్రహాలు పెట్టి పూజిస్తారు. ఆయన కూడా బ్రిటిష్ ఖజానాకు పన్ను చెల్లింపులు మెరుగు పర్చడానికే ఆనకట్టలు కట్టారంటారు, అది వేరే విషయం. కానీ, ఈ గడ్డ మీద ఎప్పుడో శతాబ్దాల కిందట కాకతీయులు తవ్వించిన గొలుసుకట్టు చెరువుల కింద కొనసాగిన వ్యవసాయ వైభవం మాటేమిటి? మెతుకుసీమ నుంచి బర్మాలోని అరకాన్ దాకా ధాన్యం బస్తాలతో బండ్ల బారు ఎడతెరిపి లేకుండా సాగిపోయిన సంగతి పాపం ఆయనకు ఎవరైనా చెప్తే బాగుండేదేమో.కాటన్‌కు పూర్వం ఆంధ్రావాళ్లు పనులు వెతుక్కుంటూ తెలంగాణ ప్రాంతానికి బతుకొచ్చిన సంగతి కూడా మరుగునపడిపోయింది. నిజమే, తెలంగాణలో కాలువల వ్యవసాయం తక్కువ, చెరువుల వ్యవసాయమే ఎక్కువ. అయితే, అవి మామూలు చెరువులు కావు. బొట్టు బొట్టు వాన నీరు ఒడిసిపట్టి, మెట్టు మెట్టుగా కట్టుకుంటూ పోయిన గొలుసుకట్టు చెరువులు. సాగు చరితలో అదొక చెరగని మైలురాయి. నీటి పారుదలలో సువర్ణాధ్యాయం. ఒక్క పాకాల కిందనే 15 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. 'పాకాల చెరువు కింద దున్నపోతు వెన్నిరిసినట్టు' వంటి సామెతలు ఇక్కడి వ్యవసాయం గొప్పదనాన్ని చాటుతాయి. ఈ గతవైభవ జ్ఞానం లేని పీసీసీ అధ్యక్షుడు ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పొరుగువారి అంటకాగే లేదా వారి మోచేతి నీళ్లు తాగే గుణమున్న నేతలకు కాంగ్రెస్‌లో ఎప్పుడూ కొదువ లేదు. ప్రభుత్వ సారథే పొరుగు నేతలకు భజనలు చేస్తుంటే వారి పార్టీ నాయకుడు ఒకడుగు ముందుకువేసి అక్కడినుంచి వచ్చినోళ్లు మనకు సాగు నేర్పారంటూ బాకాలూదే స్థాయికి దిగజారిపోయారు. ఇది ఈ గడ్డ బిడ్డలకు ఏ మాత్రం మింగుడుపడే వ్యవహారం కాదు.

# సుప్రీం తీర్పు కొన్ని కీలక ప్రశ్నలు



తమిళనాడు గవర్నర్ వ్యవహార శైలి మీద కొద్దీ రోజుల కిందట సుప్రీం కోర్టు ఒక నిర్దిష్టమైన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగంలో ఉన్న సందిగ్ధతకు తెరదించిన తీర్పు ఇది. అందుకే ఇది విశిష్టమైనదంటున్నారు అందరూ. ఈ తీర్పు మీద దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ దుమారం రేపింది ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్. ఉప రాష్ట్రపతి రాజ్యాంగబద్ధమైన పదవి. అంటే అది క్రియాశీల రాజకీయాలకు అతీతమైనది. రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉన్నవారు ఇలా కోర్టుల మీద విరుచుకు పడటం దురదృష్టకర పరిణామం. అయితే ఇది మొదటిసారి కాదు. గతంలో పీఏ సంగ్మా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నప్పుడు న్యాయ క్రియాశీలత మీద విరుచుకుపడ్డారు.అనవసరమైన విషయాల మీద మాట్లాడటం వల్ల ఏమైనా ఇబ్బంది వస్తే వీరు చేపట్టిన రాజ్యాంగ బద్ధమైన పదవులు కాపాడుతాయని నమ్మకం. పెద్దలు లోపాయకారిగా వీరి చేత మాట్లాడించటం మరొక కారణం. అయితే, రాజకీయ పదవుల్లో ఉన్న ఎంపీల వంటివారు కూడా అడ్డూఅదుపు లేకుండా న్యాయ వ్యవస్థ మీద దూకుడుగా మాట్లాడటం సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మనం మొదటిసారి చూస్తున్నాం. బీజేపీకి చెందిన నిషికాంత్ దుబే తీరు ఇందుకు నిదర్శనం. దుబే వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని బీజేపీ ప్రకటించినప్పటికీ, అది నమ్మశక్యంగా లేదు.గతంలో అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై వ్యవహారశైలి మీద కూడా కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందిబీ శాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా కూర్చున్న విషయం మీద. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ చేసిన తప్పే అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా చేశారు. ఆ విషయాన్ని మనం ఈ వేదికలో చర్చించుకున్న సంగతి 'నమస్తే తెలంగాణ' పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు కోర్టు తగిన రీతిలో స్పందించలేదు. ఇప్పుడైనా స్పందించినందుకు న్యాయవ్యవస్థను అభినందించాలి. అయితే, ఎందుకోగానీ తమిళనాడు గవర్నర్‌ను కోర్టు అభిశంసించటానికి వెనుకాడింది. ఆయన స్టాలిన్ ప్రభుత్వంతో చేస్తున్న పోరాటాన్ని చూసీ చూడనట్టు ఊరుకుంది కానీ, గవర్నర్ దురుద్దేశాన్ని కోర్టు ఎండగట్టలేకపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి ప్రతికూల పార్టీలు రాష్ట్రాల్లో నడుపుతున్న ప్రభుత్వాలకు గవర్నర్ ద్వారా ఇబ్బంది కలిగించటం ఈ నాటిది కాదు. కాంగ్రెస్ పార్టీ దీనికి తెరలేపింది. బీజేపీ ఈ చోద్యాన్ని ఒక కళగా మార్చింది. తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో జరుగుతున్నది మనం చూస్తున్నాం కదా. ఎవరిని గవర్నర్‌గా నియమించాలనే దానిమీద స్పష్టత లేకపోవటం ఒక బలమైన కారణం ఈ చోద్యానికి. గవర్నర్ వ్యవస్థను సంస్కరించటానికి ఏ పార్టీ ముందుకురావటం లేదు. ఈ వ్యవస్థతో ఇబ్బందులు పడిన తెలుగుదేశంతో సహా!మన రాజ్యాంగంలో కొన్ని సందిగ్ధమైన మాటలున్న సంగతి వాస్తవం. ఉదాహరణకు వీలైనంత త్వరగా, సరైన రీతిలో లాంటివి. గవర్నర్ విషయంలో ఈ సందిగ్ధ పదాలు బాగా ప్రస్ఫుటంగా కనపడుతాయి. రాజ్యాంగంలోని 200 అధికరణం ప్రకారం శాసనసభ ఒక బిల్లును రూపొందించిన తర్వాత ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపాలి. తన వద్దకు వచ్చిన బిల్లు మీద గవర్నర్ మూడు విధాలుగా స్పందించవచ్చు. ఒకటి ఆమోదాన్ని తెలపటం, రెండు ఆమోదించటం లేదని తెలపటం, మూడు రాష్ట్రపతి పరిశీలనకు పంపుతానని తెలపటం, ఆమోదం తెలుపని పక్షంలో బిల్లును శాసన సభకు 'వీలైనంత త్వరగా వెనక్కి పంపాలి తనకున్న అనుమానాలు, సందేహాలను తెలుపుతూ. 'వీలైనంత త్వరగా' అంటే ఎప్పుడు? కొందరు మూడు నెలలు తీసుకోవచ్చు, కొందరు మూడేండ్లు తీసుకోవచ్చు. ఇక్కడ రాజ్యాంగం స్పష్టంగా చెప్పలేదు. ఇది మన రాజ్యాంగంలోని బలహీనత.మన రాజ్యాంగ నిర్మాతలు భావితరాల రాజకీయం ఏ రూపం దాల్చుతుందో ఆలోచించలేకపోయారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఎక్కువమంది దేశభక్తి, దృఢచిత్తం మూర్తీభవించిన స్వాతంత్ర్య సమరయోధులు. కుటిల రాజకీయాలను వారు ఊహించలేకపోయారు. ఏ దేశ రాజ్యాంగమైనా ఒక ప్రాథమిక చట్టం. రాజ్యవ్యవస్థ ఏ విధంగా సాగాలనే దాని మీద కొన్ని విశాలమైన సూత్రాలను పొందుపరుచుతుందేకానీ, రోజువారీ వ్యవహారాలు ఎలా నడపాలనేది ఏ రాజ్యాంగమూ చెప్పదు. అది ప్రభుత్వాన్ని నడిపేవారు నిర్ణయించవలసిన పని. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచనే ఇప్పుడు ఏకు మేకై కూర్చున్నది. నేటి రాజకీయ నేతలు చట్టాన్ని చాలా సంకుచిత కోణంలో, మరీ ముఖ్యంగా రాజకీయంగా ప్రయోజనం లభించే కోణంలో చూస్తున్నారు. అది గవర్నర్లు కానివ్వండి, శాసనసభ స్పీకరు కానివ్వండి. ఉపరాష్ట్రపతి కూడా ఈ కోవలోకి రావటం దురదృష్టం.సుప్రీంకోర్టు 2025, ఏప్రిల్ 8వ తేదీ తీర్పులో ఈ సందిగ్ధానికి తెరదించే ప్రయత్నం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో నిర్ణయం తీసుకోవటానికి కాలపరిమితి విధించింది. ఇష్టం వచ్చినంత సేపు బిల్లు మీద కూర్చోవటం కాదు, ఏ విషయమైనా నిర్దిష్ట కాలంలో నిర్ణయించాలని చెప్పింది సుప్రీంకోర్టు. రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్, రాష్ట్రపతి కాలయాపన చేసే పనికి స్వస్తి పలికింది కోర్టు. ఇది శాసన సభాపతికి కూడా అన్వయిస్తుందనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. గవర్నర్ కన్నా పై స్థానంలో లేదు కదా స్పీకర్ పదవి. నిర్ణయం తీసుకోవటంలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి కాలపరిమితి ఉన్నప్పుడు, స్పీకర్లకు కూడా సహజంగానే కాలపరిమితి ఉంటుంది కదా!మరి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు దుమారం లేపారు ఈ విషయం మీద? అది ఆయనకు సంబంధించిన విషయం కాదు. ఒకవేళ గవర్నరు లేక రాష్ట్రపతి స్పందించినా అర్థం చేసుకోవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి నిశ్శబ్దంగా ఉన్నాడు. రాష్ట్రపతి భవనం కూడా నిశ్శబ్దంగానే ఉన్నది. మరి ఈ ధన్‌ఖఢ్ గారికి వచ్చిన సమస్య ఏమిటి? ఆయన ఎందుకు ఢమరుకం మోగించారు? రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, రాజకీయం చెయ్యవద్దు అని కోర్టు చెప్పటాన్ని రాజకీయ నేతలు సహించలేకపోతున్నారు.వారు నేరుగా బయటపడలేక, బయటపడితే అది మరో దుమారానికి దారితీస్తుంది. కాబట్టి, మరొకరి భుజం మీద తుపాకీ పెట్టి పేల్చటం లాంటిది ఇది. కర్ర విరగకూడదు, పాము చావ కూడదు! కానీ, కొడుతూనే ఉండాలి. మరి వీరు ఎందుకు తమ బాజాలను అరువు ఇస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ ప్రయోజనం కోసం. ఏం సందేహం లేదు!జగదీప్ ధన్‌ఖఢ్ గనుక కోర్టులు కూడా కేసులు పరిష్కరించటంలో కాలయాపన చేస్తున్నవి కదా, మరి కేసులు పరిష్కరించే విషయంలో కాలపరిమితి ఎందుకు విధించటం లేదని అడిగినట్లయితే గొప్ప హీరో అయ్యేవాడు. కానీ, తనది కాని పనిని నెత్తిన వేసుకొని అభాసు పాలయ్యాడు. మరి అన్ని హద్దులూ దాటి కోర్టును దూషించిన నిషికాంత్ దుబే పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పులు అరాచకానికి దారితీస్తాయన్నాడు, కోర్టు మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నాడు. మరి ఆయన మీద ఏం చర్యలుండవా? అదే సామాన్య మనిషి అంటే కంటెంప్ట్ కింద కోర్టు కటకటాల వెనక్కి నెట్టదా? ఎంపీకి ఒక నిబంధన? ఎంపీని ఎన్నుకునే వారికి మరొక నిబంధనా? ఇదేనా చట్టం అందరికీ సమానం అంటే? దుబేని కోర్టు ఎందుకు ఉపేక్షిస్తుంది?ఇక తమిళనాడు గవర్నర్ విషయానికి వస్తే కోర్టు ఆయన్ని అభిశంసించక పోయినా తప్పుపట్టిన విషయం అందరికీ తెలుసు ఒక్క ఆయనకు తప్ప. ఆయన వ్యవహారశైలి 'మాల ఫైడ్' అని అనకపోయినా 'బోనఫైడ్' కాదూ అని కోర్టు స్పష్టంగా చెప్పింది. అయినా ఆయన పదవి నుంచి వైదొలగలేదు. కేంద్రంలో బీజేపీ పెద్దలు కూడా ఆయన్ని వైదొలగమని చెప్పలేదు. కనీసం రాష్ట్రపతి అన్నా ఆయన్ని పదవినుంచి తప్పుకోమని చెప్పాలి కదా! అదీ లేదు. ఈ పరిస్థితిలో సామాన్య మనిషికి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి పట్ల ఏం గౌరవం ఉంటుంది? రాజ్యాంగం పట్ల కూడా గౌరవం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది కదా! ఇవే ఈ వ్యాసం లేవనెత్తుతున్న కీలక ప్రశ్నలు. ఇవి కీలక ప్రశ్నలే కదా! కాదంటారా?

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 24 - 04 - 2025

# మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేని 'హిట్-3'.. ఎక్కడంటే?

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3' ఇప్పటికే సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. అయితే, 'హిట్-3' చిత్రం ఒక ప్రాంతంలో కేవలం సింగిల్ స్క్రీన్స్‌లోనే రిలీజ్ కానుంది.హిట్-3 చిత్రాన్ని నార్త్ బెల్ట్‌లో మంచి అంచనాల మధ్య రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా హిందీ వర్షన్‌ను అక్కడ మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేకుండా కేవలం సింగిల్ స్క్రీన్స్‌లో మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. బాలీవుడ్ చిత్రం 'రైడ్-2' కూడా మే 1న వస్తుండటంతో ఆ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఇక 'హిట్-3' మూవీలో అందాల భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తోంది.




# సల్మాన్ ఖాన్ సినిమాలో కాజల్ అగర్వాల్ కు నిరాశ

ఈద్ సందర్భంగా విడుదలైన సల్మాన్ సినిమా 'సికందర్'సల్మాన్, కాజల్ మధ్య ఉన్న కీలక సన్నివేశం తొలగించిన మేకర్స్ బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని ఎందుకు తొలగిచారంటున్న నెటిజన్లు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల నటించిన 'సికందర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాలను అందుకుంది. వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించి, ఇంకా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నప్పటికీ... ఈ సినిమా కథనం, స్క్రీన్‌ప్లే పరంగా విమర్శకుల నుంచి పెదవి విరుపులు ఎదుర్కొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమా నుంచి తొలగించిన ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సన్నివేశంలో అందాల భామ కాజల్ అగర్వాల్ కూడా ఉండటం విశేషం.ఆన్‌లైన్‌లో, ముఖ్యంగా ఎక్స్ వేదికలో ప్రత్యక్షమైన ఈ వీడియోలో, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్ర తన సంకుచిత భావాలు గల మామగారు, భర్త పెట్టే ఇబ్బందులతో తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుంది. అయితే, అదే సమయంలో సల్మాన్ ఖాన్ పాత్ర ఆమెను కాపాడుతుంది. అనంతరం, జీవితం ఎంత విలువైందో వివరిస్తూ, ఆమె అత్తమామల ఆలోచనా విధానం మారాలని హితవు పలికేలా సంభాషణ సాగుతుంది.ఈ తొలగించిన సన్నివేశం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న, బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని సినిమా ఫైనల్ కట్ నుంచి ఎందుకు తొలగించాల్సి వచ్చిందని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మహత్యల నివారణకు ఇలాంటి సన్నివేశాలు ఎంతో అవసరం. ఎంతో అందంగా చిత్రీకరించారు. సల్మాన్ చెప్పిన విధానం బాగుంది. దీన్ని ఎందుకు తొలగించారు?" అంటూ ఒక నెటిజన్ ట్వీట్ చేశారు.మరొక నెటిజన్, "ఈ సీన్‌ను ఎడిటింగ్‌లో ఎందుకు తీసేశారు? అని ప్రశ్నించారు. ప్రజలు చూడాల్సిన ముఖ్యమైన సన్నివేశం ఇది. ఎందుకింత పేలవమైన ఎడిటింగ్? అని అడిగారు. ఇలాంటి అభిప్రాయాలే మరికొందరు వ్యక్తం చేస్తూ, ఈ సన్నివేశం సినిమాలో ఉండి ఉంటే మరింత ప్రభావవంతంగా ఉండేదని వ్యాఖ్యానిస్తున్నారు.ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన 'సికందర్' చిత్రం ఈద్ సందర్భంగా విడుదలైంది. ఇందులో సల్మాన్ ఖాన్, కాజల్ అగర్వాల్‌తో పాటు రష్మిక మందన్న, సత్యరాజ్, శర్మన్ జోషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ తొలగించిన సన్నివేశంపై చిత్ర బృందం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.



# మరో కొత్త అవతార మెత్తిన అనసూయ



# 'కల్కి 2' రిలీజ్ గ్రహాలు అనుకూలించాలట!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేయగా పూర్తి సైన్స్ ఫిక్షన్ మూవీగా అదిరిపోయే గ్రాఫిక్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులు ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ భైరవ అనే పాత్రలో నటించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది.కాగా ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ గతంలోనే వెల్లడించింది. దీంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు తెరకెక్కుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాపై తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'కల్కి 2' చిత్రం రిలీజ్ కావాలంటే 3-4 గ్రహాలు అనుకూలించాలని గతంలో చెప్పాను. కానీ, ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావాలంటే ఏకంగా 7-8 అనుకూలించాలి అని నాగ్ అశ్విన్ అన్నారు.ఇక ఈ సీక్వెల్ చిత్రం పట్టాలెక్కాలంటే ప్రభాస్ ప్రస్తుతం కమిట్ అయి సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇక 'కల్కి 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332